క్లుప్తంగా

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కపివర్దన్



ఎల్కతుర్తి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన ఆడెపు కపివర్దన్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కపివర్దన్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికార సాధనకోసం, సంఘం అభివృద్ధికోసం తనవంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ సంతోష్‌కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'కంటి వెలుగు' శిబిరం



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాకలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండోవిడత కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న 218 మందికి బుధవారం సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 18 ఏళ్లు పైబడిన గ్రామస్తులందరికీ డాక్టర్ రవీంద్ర, సుగుణలతో కూడిన వైద్య బృందం కంటిపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఎంజీఎంకు రెఫర్ చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాసప్రసాద్, రవీందర్, దిలీప్, హెల్త్‌అసిస్టెంట్ రోజ్లిన్, సాంబలక్ష్మీ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ


శాయంపేట : మండలంలోని పత్తిపాక అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని మాజీ అధ్యక్షుడు బొల్లెపల్లి ప్రసాద్, నాగుల పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంగరి విజయ్, ప్రధాన కార్యదర్శి నాలికే శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా కొంగర వినీత్, మగ్గం సుమన్, సహాయ కార్యదర్శులుగా నాగుల ప్రశాంత్, కొంగర అంబేద్కర్, కోశాధికారి ఒంటేరు మనోహర్, క్రీడ సెక్రటరీగా కూనమల్ల వినయ్, నాలుక నాగరాజు, సాంస్కృతిక కార్యదర్శిగా నాలికే రాకేష్, మగ్గం రాజుతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

మజ్జిగ ప్యాకెట్ల అందజేత



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముస్తాపూర్‌లో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే స్కూల్ విద్యార్థులకు 300 ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు మాడుగుల సంపత్‌కుమార్, ఏనుగు రామ్‌రెడ్డి, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యత చాటాలి



శాయంపేట : పద్మశాలీ కులస్తుందరూ ఏకతాటిపై నిలిచి తమ ఐక్యతను చాటుకోవాలని పద్మశాలీ మండల అడహక్ కమిటీ కన్వీనర్ వావిలాల వేణుగోపాల ప్రసాద్ అన్నారు. మండలంలోని ఐదు గ్రామాల్లో బుధవారం పద్మశాలీ గ్రామ కమిటీలను అడహక్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కొప్పుల, గట్లకనిపర్తి, జోగంపల్లి, గోవిందాపూర్, నర్సింహులపల్లె, గ్రామ కమిటీ అధ్యక్షులుగా సామల విజయ్, కుసుమ మురళీ, పసునూటి భానుప్రకాశ్, దాసి శ్రావణ్, గడ్డం రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన గ్రామాల్లో త్వరలో గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని కన్వీనర్ తెలిపారు. కార్యక్రమంలో కోకన్వీనర్ కందగట్ల ప్రకాశ్, సభ్యులు సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, సామల భిక్షపతి, గుర్రం అశోక్, పల్నాటి జలంధర్, అల్లె రాజేరు, బూరపైడీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే సతీష్‌కుమార్



ఎల్కతుర్తి : కమ్యూనిటీ చేనేత భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సూరారంలో రూ.25 లక్షలతో నిర్మించే పద్మశాలీ కమ్యూనిటీ చేనేత భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. సంవత్సరంలో పూర్తి చేసిన పల్లె దవాఖాన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన కుటుంబానికి మొదటి నుంచి అండగా నిలుస్తున్న గ్రామం సూరారం అని గుర్తుచేశారు. సూరారం భూములు విలువ కలిగినందున వాటిని తొందరపడి అమ్ముకోవద్దని సూచించారు. పేదప్రజల ఆరోగ్యానికి భరోసాగా పల్లె దవాఖానలు నిలుస్తాయన్నారు. దళితరత్న అవార్డులు అందుకున్న రాజు, సీసీ అంబాల రవీందర్, వీఆర్ఏ ఉపేందర్‌లను శాలువాతో సన్మానించారు.

పేదలకు అండగా కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి పథకం నిరుపేదలకు భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో 37 మంది లబ్ధిదారులకు రూ.37.4 లక్షల విలువగల కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, డీ ఎంహెచ్ఓ సాంబశివరావు, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, సర్పంచ్ కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, నాయకులు తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, ఎల్తూరి స్వామి, పిట్టల మహేందర్, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, సతీష్, సమ్మయ్య వైద్యాధికారి హిక్తేదార్ అహ్మద్, రవీందర్ రెడ్డి, ప్రత్యూష, సూపర్‌వైజర్ జునేది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీకి చెందిన సుమారు 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరడంతో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వేముల శివకుమార్, రమేష్, అజయ్, అశోక్, సతీష్, రాజ్‌కుమార్, నగేష్ చేరినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ తెలిపారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండలంలోని సూరారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఏపీఎం రవీందర్, సీసీ రవీందర్, సర్పంచ్ కుర్ర సాంబమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేదర్, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత

● ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



ధర్మసాగర్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ధర్మసాగర్: రైతులకు సాగునీరు అందించడానికి సాగునీటి రంగానికి అధిక ప్రధాన్యతనిస్తూ అనేక ప్రాజెక్టులను పూర్తి చేసి ఎడారిగా ఉన్న తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని నారాయణగిరిలో ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సీఎం కేసీఆర్ అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులు పండించిన ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఎవరు కూడా ఆందోళన చెంది తక్కువ ధరకు అమ్ముకోకూడదని తెలిపారు. కార్యక్రమంలో వేలేరు ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి పద్మ, రేమిడి రఘుపాల్‌రెడ్డి, ఏడుదొడ్ల తిరుమల్‌రెడ్డి, మండల సత్యనారాయణ,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేద ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

ధర్మసాగర్(వేలేరు): తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారఖ్ పథకం గొప్ప వరమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు బుధవారం చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే సిఎం కేసీఆర్ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, తహసీల్దార్ సమ్మయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జానీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

ఐనవోలు: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని గర్మిళ్లపెల్లిలో రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న దుస్తులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసం అంతా నిష్టతో 15 గంటల పాటు ఉపవాసం ఉంటారన్నారు. అలాగే రోజంతా 5 సార్లు నమాజ్ ప్రార్థనలు చేస్తారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1500 ముస్లిం కుటుంబాలకు గిఫ్ట్ ప్యాకెట్స్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గండి మల్లికాంబ, ముస్లిం ఇమాంలు, మతపెద్దలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పంచరాయి భూమిని పేదలకు పంచాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నేతలు

ధర్మసాగర్(వేలేరు): మండలంలోని కన్నారం గ్రామంలో ప్రభుత్వ పంచరాయి భూమిని దున్నుకొని బతుకుతున్న గ్రామీణ పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొన్నాల సమ్మయ్య, మొగిలిచర్ల వీరస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో బుధవారం వేలేరులోని అంబేడ్కర్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కన్నారంలో ఉన్న పంచరాయి భూమి 211 ఎకరాలు సర్వే చేసి పేదలకు హక్కుపత్రాలు ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా విన్నవించుకోవడం జరుగుతుందన్నారు. కానీ ఇప్పటివరకు సర్వే చేసి హక్కు పత్రాలు ఇవ్వలేదని తెలిపారు. ఈ పంచరాయి భూమిని కొందరు దళారులు, భూస్వాములు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ప్రజలందరూ ఐక్యంగా అ భూమిని సంఘం ఆధ్వర్యంలో దున్నుకొని బతుకుతున్నారని అన్నారు. సమష్టి వ్యవసాయం చేసుకుంటున్న పేదలకు పట్టాలిస్తూ బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇల్లందుల శోభన్ బాబు, ఓపీడీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మార్క వెంకటయ్య, మండల నాయకులు కోళ్ల సాగర్, రవీందర్, బొల్లం కనకయ్య, కాశబోయిన ఎల్లయ్య, ఖాత కొమురయ్య, సింగారపు శాంత, ఎర్రోళ్ల సరిత, నిర్మల, లక్ష్మి పాల్గొన్నారు.

పథకాలపై యువత చూపు



బీజేపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి

పరకాల: దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై యువత ఆకర్షించబడుతుందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపూర్‌లోని 38, 39, 64 శక్తి కేంద్రాల యువకులు బీజేపీ నాయకుడు దుబాసి వెంకటస్వామి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్, బూత్ అధ్యక్షుడు గాజుల రంజిత్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఎమ్మెల్సీ 'పల్లా' ఆర్థికసాయం



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ధర్మసాగర్(వేలేరు): అంతర్జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన వేలేరు మండలంలోని మల్లికుదుర్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మోడెం రిషికి రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. భూటాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలకు రిషి ఎంపిక కాగా ఆ దేశానికి వెళ్లే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న వేలేరు జెడ్పీటీసీ చాడ సరిత, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపీటీసీ బాల్నె వెంకటేశ్వర్లు విద్యార్థి సమస్యను ఎమ్మెల్సీ పల్లా దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పల్లా స్పందించి క్రీడల్లో రాణిస్తున్న రిషికి రవాణా ఖర్చుల నిమిత్తం రూ.50 వేల చెక్కును అందజేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం దుర్గా భవాని ఆధ్వర్యంలో విద్యార్థిని అభినందించి చెక్కును అందచేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు రాణించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రిషి ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ జాని, ఉపసర్పంచ్ గోవింద సురేష్, నార్లగిరి ప్రవీణ్, ఇట్టబోయిన భూపతిరాజ్, పీఈటీ సుమలత, బట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న మాట్ల రమేష్

కమలాపూర్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బీజేపీ హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కో కన్వీనర్ మాట్ల రమేష్ అన్నారు. కమలాపూర్‌లోని ఈటల నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై, తెలంగాణ ఉద్యమకారులు, ప్రభుత్వ అధికారుల, గవర్నర్, మహిళల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉద్యమకారులు ఎవరో, ఉద్యమ ద్రోహులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎమ్మెల్యే ఈటల పట్ల కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రానున్న కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శోభన్‌బాబు, ఎంపీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సాంబరావు, మీడియా కన్వీనర్ తిరుపతి, నాయకులు శోభన్‌బాబు, ఓదెలు, రాజేశం, రాకేష్, ప్రసాద్, పవన్ కల్యాణ్, చందర్‌సింగ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు లేకుండా ఎలా చేశారు ?

ఐనవోలు: ఐలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి నియామక ఉత్తర్వులు అధికారికంగా లేకుండా ప్రమాణ స్వీకారం ఎలా చేయించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఎండోమెంట్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ దేవాలయంలో దైవ కార్యక్రమాలు, జాతర సమయం ముగిసినప్పటికీ ఆగమేఘాల మీద ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఆలయ కమిటీని పునరుద్దరించాల్సిన అవసరం ఏముందని విమర్శించారు. హైకోర్టు తీర్పు కమిటీకి అనుకూలంగా వచ్చినప్పటికీ ఎండోమెంట్ అధికారులు ప్రొసీజర్ ఫాలో కాకుండా అధికార పార్టీ వలలో పడ్డారని ఆరోపించారు. అధికారులెప్పుడూ రాజకీయ నాయకులు విసిరిన వలలో పడ కూడదని హితవు పలికారు. రాజకీయాలకు అడ్డుకట్ట వేసి పారదర్శకంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఆలయ ఈఓకు లేదా అని ప్రశ్నించారు. ఈ అంశాన్ని ఎండోమెంట్ ఉన్నతాధికార్లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవి రెడ్డి, జెట్టబోయిన రాజు, బీరం మౌనిక, దేవేందర్ రెడ్డి, జెట్టబోయిన లక్ష్మి, కుమారస్వామి, కొత్తూరి సునీల్, ఎండీ రహీం పాషా, యాకర సాంబయ్య, బరిగల భాస్కర్ పాల్గొన్నారు.

నేటినుంచి చెక్కుల పంపిణీ



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శంకర్

దామెర: పంట నష్టపరిహారం చెక్కులను గురువారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ కాగితాల శంకర్ బుధవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 డిసెంబర్, 2022 జనవరి నెలల్లో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 440 మిర్చి రైతులకు గాను రూ.14,61, 240లు, 437 మంది మొక్కజొన్న రైతులకు రూ. 17, 93,512 నష్టపరిహారం మంజూరైనట్లు వెల్లడించారు. మిర్చి పంటనష్టం వాటిల్లిన రైతులకు గురువారం నుంచి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొక్కజొన్న రైతులకు త్వరలోనే పంపిణీ చేస్తామని వివరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఎండీ. జాకిర్‌అలీ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ పవన్ తదితరులు ఉన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



ఆత్మకూరు : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



పరకాల: రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి



ఐనవోలు : పాయసం వస్తువులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నడికూడ : ఇఫ్తార్ విందులో ఇనగాల

ఆత్మకూరు: మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పర్వతగిరి రాజు అన్నారు. మండలకేంద్రంలోని మజీద్‌లో బుధవారం ముస్లింలకు ఇఫ్తారు విందు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బయ్య తిరుపతి, మండలయూత్ కాంగ్రెస్ కార్యదర్శి తనుగుల సందీప్, నాయకులు మొహమ్మద్ ఖాజా, అలువాల రవి, పూజరి రాము, కాడబోయిన రమేష్, కిరీటి, అయోధ్య, కరీమ్ పాల్గొన్నారు.

గుడెప్పాడ్‌లో...

మండలంలోని గుడెప్పాడ్‌లో బీఆర్ఎస్ మైనార్టీసెల్ నాయకుడు, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ బాబుమియా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

నడికూడ : మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో బుధవారం పరకాల నియోకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లింల మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ

పరకాల: పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రంజాన్ కానుకలను మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో సంబంధిత కౌన్సిలర్లు ముస్లింలకు పంపిణీ చేశారు. 1వ వార్డు పరిధిలో కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ , 15వ వార్డులో చందుపట్ల సుజాత కానుకలను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏకు రాజు, పోరండ్ల సంతోష్, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ అలీ, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డీ బీయాబానీ, నాయకులు చందుపట్ల సాయితిరుపతిరెడ్డి, నవీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు: మండలంలోని గర్మిళ్లపెల్లిలో రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లింలకు ఎంపీటీసీ బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి పాయసం సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ముస్లీం కుటుంబానికి సేమియా, చక్కర, బాదాం, కిస్మిస్, జీడి పప్పు తదితర సామగ్రి అందించారు. ఇంటింటికి వెళ్లి అందించిన వారిలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాలబోయిన రాజు, ఉపాధ్యక్షుడు ఎల్లగౌడ్, ఎండీ రషీద్, గబ్బెట భిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనీల్, ఉపాధ్యక్షుడు మురళి, రాము, మైనార్టీ అధ్యక్షుడు దుబాయ్ మైన్, వార్డు మెంబర్ రోజా, అశోక్, ఎండీ సోను, పాషా, రాకేశ్, బబ్లూ, అనిల్. ప్రవీణ్. చాన్‌మద్, ముబీన్, అధిల్, సోహైల్, సన్నీ ఉన్నారు.

బిల్లులపై విచారణ

దామెర: మండలంలోని ఊరుగొండ గ్రామపంచాయతీ పరిధిలో ఇంకుడు గుంతల బిల్లులపై బుధవారం విచారణ చేపట్టారు. కొన్ని నెలల క్రితం గ్రామస్తులు ఇంకుడుగుంతలు నిర్మించుకున్నారు. కానీ లబ్ధిదారులకు బిల్లులు రాకపోవడంతో అధికారులకు మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఏపీఓ శారద గ్రామంలో పర్యటించి ఇంకుడు గుంతలను పరిశీలించారు. వాటికి సంబంధించిన మస్టర్లను పరిశీలించి, త్వరలోనే బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఏపీఓ వెంట టీఏలు సురేందర్, ప్రిసిల్లా, ఫీల్డ్ అసిస్టెంట్ రజని తదితరులు ఉన్నారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ చేయాలి



మార్కెట్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ కార్మిక సంఘం నాయకులు

పరకాల: వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న 185 మంది కార్మికులకు దుస్తులు పంపిణీ చేయాలని భారత ట్రేడ్ యూనియన్ నాయకుడు లంకదాసరి అశోక్ కోరారు. స్థానిక ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణికి బుధవారం మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో కోడెపాక ఐలయ్య, కిషన్, నాగెల్లి శంకర్, శ్రీపతి రాజయ్య, కోట మైసయ్య, కోట యాదగిరి, డబ్బా రాజయ్య, నాగలి భద్రయ్య, ధర్మ, భద్రయ్య ఉన్నారు.

చదువుతోనే పేదరికం తొలగిపోతుంది



మాట్లాడుతున్న రాధ

కమలాపూర్: చదువుతో పేదరికం, అసమానతలు తొలగిపోతాయని ఐఈడీఏ కో ఆర్డినేటర్, సెక్టోరియల్ అధికారి రాధ అన్నారు. కమలాపూర్‌లోని టాకీస్ ఏరియా ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకం కావాలని, విద్యార్థులు క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగి ఉండి మంచిగా చదువు కోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. హెచ్‌ఎంలు పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, టి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనాథ్, మహేందర్‌రెడ్డి, కాంతయ్య, మమత, పాల్గొన్నారు.